
గురువులు

# గురు గోవింద్ సింగ్



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

“ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్” ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

“ మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి “

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పుస్తక క్ర.సం:2

# గురుగోవింద సింగ్

రచన :

సత్యపాల్ పటాయిత్

అనువాదం

లక్ష్మీనారాయణ

ప్రధాన సంపాదకులు

(మూలరచన)

ఎల్.ఎస్.శేషగిరిరావు

భారత భారతి పుస్తక మాల

(తెలుగు సంస్కరణ)

3-4-852, బర్కత్‌పురా, హైదరాబాద్ - 27

# ఇది మా మాట

కేవలం భారత దేశంలోనే కాక, మొత్తం ప్రపంచం లోనే ప్రఖ్యాతులైన మన పూర్వీకులను స్మరించడం, వారి జీవితాలను అధ్యయనం చేయడం ఎల్లప్పుడూ ప్రేరణదాయకంగాను, మార్గదర్శకంగాను ఉండగలదనడంలో సందేహంలేదు.

మన చరిత్రకే వన్నెతెచ్చిన ఆ మహనీయుల జీవితాలను సరళమైన, ఉత్తేజకరమైన భాషలో ప్రజలకందించే చక్కని ప్రయత్నాన్ని రాష్ట్రోత్థాన పరిషత్, బెంగుళూరు వారు ప్రారంభించారు.

"నవభారతి" ఆ పుస్తకాలను తెలుగులోకి అనువదించే బృహత్కార్యాన్ని చేపట్టింది. భారత భారతి పుస్తకమాల రూపంలో మీ చేతుల్లో ఉన్న పుస్తకాలు ఆ ప్రయత్న ఫలితమే. మన చరిత్రలోని మహాపురుషుల జీవితాలు ఈ పుస్తకమాల ద్వారా మీకందించబడతాయి.

అమరమైన, అనంతమైన మన గత చరిత్ర అనే అమృత స్రోతస్సును తరువాతి తరానికి అందించగలుగుతున్నామనే సంతృప్తితో ఈ పుస్తకాలను మీ ముందు పెడుతున్నాం. మీరు కూడా ఈ కృషిని ప్రశంసించగలరని, ప్రోత్సహించగలరని ఆశిస్తాను.

మూల రచనను సరళమైన, ఆహ్లాదకరమైన రీతిలో తెలుగులోకి అనువదించిన అనువాదకులకు ధన్యవాదాలు.

హరిహర శర్మ
సంపాదకులు.

# గురుగోవిందసింగ్

సకల జగత్ మే ఖాల్సా పంథ్ గాజే
జగే ధరమ్ హిందూ తురక భండబాజే||

'ప్రపంచమంతా ఖాల్సాపంథ్‌ను ప్రస్తుతించాలి. తురకల దురాగతాలకు అంతం పలకాలి. హిందూ ధర్మం జాగృతం కావాలి' అన్న సందేశంతో హిందూ ధర్మరక్షణకై సిక్కు పంథాను రూపొందించిన మహనీయుడు గురుగోవిందసింగ్.

జీవితమంతా యుద్ధరంగంలోనే గడిపి, భార్యా బిడ్డలనందరినీ పణంగా పెట్టి, హిందూ ధర్మం, దేశస్వాతంత్ర్యాలకోసమే పోరాడిన మహావీరుడు గురుగోవిందసింగ్.

పవిత్రత, పరాక్రమం మేళవించిన ఒక నవీన సిక్కు పరంపరను సృష్టించిన ఆ మహాపురుషుని జీవితాన్ని ఈ పుస్తకంలో దర్శిస్తాం.

# గురుగోవింద సింగ్

“గుర్తుంచుకో! నీవు దేశసౌభాగ్యాన్ని కోరే వాడవయితే గురుగోవింద సింహుడివి కావాలి. మనదేశవాసులలో వేలకొలది తప్పులను వెతికేట ప్పుడు వారిలో హిందూరక్తం ప్రవహిస్తుందన్న విషయాన్ని మరచిపోవద్దు. వారు నీకు హాని తలపెట్టడానికి సిద్ధమైనప్పటికీ, వారిని ఆరాధ్య దేవతలుగా భావించి పూజించు. నిన్ను వారు దూషిస్తున్నప్పటికీ వారితో మంచిస్నేహితునిగా మాట్లాడు. వారు నిన్ను బయటకి గెంటివేస్తే దూరంగా పోయి శక్తివంతుడయిన గురుగోవింద సింహునిల- మృత్యుగుహలో హాయిగా నిద్రించు. అటువంటి వ్యక్తి మాత్రమే నిజమైన హిందు వుగా మనగలుగుతాడన్న ఈ ఆదర్శం ఎల్లప్పుడూ మనముందుండాలి. రా! మనం మన వివాదా లన్నీ పక్కనపెట్టి ఆత్మీయతాధారలను అంతటా ప్రవహింప చేద్దాం.” ఇవి స్వామివివేకానంద చెప్పిన మాటలు. “లక్షమందిలో ఒకడై పోరాడు. పక్షులతోనైనాకలసిపోరాడు. అప్పుడే నీ పేరు గురు

గోవింద సింహుడు.” గురుగోవిందుని ప్రతాపాన్ని సమాజంపట్ల అతని ఆలోచనను గురించి స్వామి వివేకానంద అన్న మాటలకు ఈ సామెత మరింత పుష్టిచేకూరుస్తుంది.

“పక్షులతోనైనా కలసి పోరాడు” సామాన్యమైన పక్షులలో సైతం ఇంతశక్తిని జాగృతం చేయగల ఆత్మవిశ్వాసం ఎవరిలో ఉంటుందో అతనే సిక్కుల పదవగురువు గురుగోవింద సింహ అని గ్రహించాలి. గురునానక్‌తో ప్రారంభమయిన గురు పరంపర పదవ గురువుతో సమాప్త మయింది. తన తరువాతనుండి గురుగ్రంథసాహిబ్‌నే గురువుగా భావించాలని గురుగోవింద్ ఏర్పాటు చేసిన పద్ధతే నేటికీ ఆచరణలో కొనసాగుతోంది.

సమాజాన్ని సంస్కరించడానికి, ఏకాత్మత, అఖండత, ధర్మంపట్ల నిష్ఠను సమాజంలో నిర్మాణంచేయడానికి, తద్వారా ఒక మంచి మార్పును సాధించే కృషిని ప్రారంభించడానికోసమే గురునానక్ సిక్కు పంథాను ప్రారంభించాడు. అనేక ఆటంకాలను ఈ ప్రయత్నంలో ఆయన విజయవంతంగా

ఎదుర్కొన్నాడు. అయితే గురుతేజ్ బహదూర్ బలిదానం తర్వాత ఆ పంథాకు అనేక సవాళ్ళు ఎదురయ్యాయి. త్యాగం, బలిదానాలను కోరే ఒక నాయకత్వం అవసరమైంది. సరిగ్గా ఆ పరిస్థితులలో గీటురాయిపై గీచి ఎంపిక చేసినట్లు గురుగోవిందసింగ్ వ్యక్తిత్వం ప్రత్యక్షమైంది.

## బాల్యమునుండీ ధైర్యసాహసాలకు పెట్టింది పేరు:

గురుగోవిందుని చిన్నతనంలో జరిగిన ఒక సంఘటన ఇది. ఔరంగజేబు అత్యాచారాలకు బలియైన కాశ్మీరీ బ్రాహ్మణులు గురుతేగ్ బహదూర్ వద్దకు వచ్చారు. ఈ అత్యాచారాల నుండి విముక్తికి ఏదైనా మార్గాన్ని చూపమని కోరారు. గురుతేగ్ బహదూర్ ఆలోచనలో పడ్డాడు. తండ్రి ఆలోచనలో పడడం చూచిన బాలగోవింద సింహుడు తండ్రిని కారణమడిగాడు. దానికి గురుతేగ్ బహదూర్ "ఎవరో ఒక మహాపురుషుని బలిదానంతో కానీ ఈ సమస్య పరిష్కారం కాదు" అని అన్నాడు. వెను

వెంటనే దానికి సమాధానంగా బాలగోవిందుడు "మిమ్ములను మించిన మహాపురుషుడు వేరొక రెవరు?" అని అన్నాడు. అప్పటికి గోవిందుని వయస్సు 9 సంవత్సరాలే. ఇంత చిన్నవయసులో అంత నిబ్బరంగా, సూటిగా కొడుకు చెప్పిన మాటలు వినగానే గురుతేజ్ బహదూర్ హృదయం గర్వంతో ఉప్పొంగింది. "గురుతేజ్ బహదూర్ మతాంతరీకరణకు పాల్పడితే బ్రాహ్మణులందరూ మతం మారటానికి సిద్ధంగా ఉన్నారు" అని ఔరంగజేబుకు చెప్పించాడు. ఇక ఆ తరువాత ఢిల్లీలో గురుతేజ్ బహదూర్ యొక్క అమరమైన బలిదానం క్రొత్త చరిత్రను సృష్టించింది.

గురుపీఠాన్ని స్వీకరించకముందు గురుగోవింద సింహునికి ఇంతటి దూరదృష్టి ఉండేది. తండ్రినే బలిదానం చేయడానికి సంసిద్ధుని చేసిన ఈ వీర కిశోరం ఈ భావననే తన కుటుంబంలో కూడా గాఢంగా నాటుకునేటట్లు చేశాడు.

ఇద్దరు కుమారులు నవ్వుతూ నవ్వుతూ యుద్ధ రంగంలో దూకారు. మరో ఇద్దరు చిన్నకుమారులు




" 'మీకంటే మహాపురుషులెవరున్నారు తండ్రీ!' "

సజీవంగా సమాధి చేయబడ్డారు. వారినోటివెంట 'అబ్బా!' అన్న ఒక్క బాధాకరమైన మూలుగు కూడరాలేదు. అలా తన కుటుంబం మొత్తాన్ని బలిదానంగావించి సమాజంముందు, దేశంముందు ఒక ఆదర్శాన్ని గురుగోవింద్ నిలబెట్టాడు. అంతేకాదు! సన్యాసిగా, బైరాగిగా మారిన ఒక యువకునిలో క్రొత్త ఉత్సాహం, సరియై నజీవన దృష్టి ఆయన నిర్మాణం చేశాడు. ఆ తదుపరికాలంలో అదే బందాబైరాగి విదేశీప్రభుత్వం పాలిట యమధర్మరాజుగా మారాడు. దేశంకోసం అర్పించడంలోనే తనజీవితానికి సాఫల్యం ఉందని అనుభూతి చెందాడు.

అక్బరు నిర్మాణం చేసిన రాజకీయపరమైన శాంతి పూర్తిగా నష్టమైన తరుణంలో గురు గోవిందుని జననంజరిగింది. అదే సమయంలో ఔరంగజేబు కుటిల విధానాల కారణంగా పంజాబ్, మహారాష్ట్రలలో సంఘర్షణలకు శ్రీకారం చుట్టబడింది.

నిజానికి ఇతరమతాలపట్ల అసహిష్ణుత అనేది

ఔరంగజేబుతో ప్రారంభమయినదికాదు. షాజహాన్ పరిపాలన కాలం నుండి అది కొనసాగుతూ వస్తోంది.

1632వ సం.ములో షాజహాన్ తనరాజ్యంలో క్రొత్తగా దేవాలయాలు నిర్మించరాదని ఒక శాసనాన్ని చేశాడు. నిర్మాణంలో ఉన్నవాటిని కూలగొట్టించాడు. అక్బర్ గోవధపై విధించిన నిషేధం కూడా ఆసమయంలో తొలగించబడింది. వీటన్నింటి ఫలితంగా మొగలాయి పరిపాలనపై వ్యతిరేకత పెరగసాగింది. మధురసమీపంలో జాట్ ప్రజలు జమిందార్ గోకుల్ నాయకత్వాన తిరుగుబాటు చేసి మొగలు సర్దారును, అతడి సైనికులనుచంపివేశారు. అప్పటికి గురుగోవింద్ వయస్సు కేవలం 3 సం||లే. ఈ తిరుగుబాటును పాలకులు అణగదొక్కినప్పటికీ లోలోపల అగ్నిరాజుకుంటూనే ఉంది. గురుగోవిందునికి 5 సం.ల వయస్సు వచ్చేసరికి రాజాఛత్రసాల్ ఔరంగజేబుతో పోరాడుతున్నాడు. తరువాత సంవత్సరమే నారనేల్ కి చెందిన 'సత్నామీ సంప్రదాయ' ప్రజలు

కంపించాయి. దుర్గాదాస్, మహారాణా రాజసింహుల వీరగాధలు విన్న 13 సం.ల గురుగోవిందుని ఒళ్ళుపులకరించేది.

## బలహీనసమాజం

ఆ సమయంలో హిందూసమాజం, కుల, మతాల పేరిట చీలిపోయి బలహీనపడి ఉంది. విదేశీయుల ఆక్రమణను ఎదిరించే శక్తిలేనిదై ఉంది. ఇటువంటి పరిస్థితులకారణంగా పంజాబును పాలించిన ఆఖరిరాజు అనంగ పాలుని తరువాత గురునానక్ వరకు 450 సంవత్సరముల దాకా హిందూ సమాజానికి సహకారమందించేందుకు ఒక్క వ్యక్తి కూడా పంజాబులో ముందుకురాలేదు. గురునానక్ పంజాబులో ఉన్న పీడితులు, ఉపేక్షితులు, ఆత్మవిస్మృతిలో ఉన్న వ్యక్తులను మొదటిసారి మేల్కొలిపాడు. ఇటువంటి రాజకీయ, సామాజిక పరిస్థితులలో గురుగోవింద సింహుని జననం జరిగింది. అది 1723 విక్రమశకం శుద్ధ సప్తమి (క్రీ.శ.1666).

గురుతేజ్ బహదూర్ తన భార్య గుజారి మరియు కొందరు శిష్యులతో కలిసి తూర్పు భారతయాత్రకు బయలుదేరాడు. గర్భవతిగా ఉన్న భార్యను కొందరు శిష్యులతో పాట్నాలో వదలి తేజ్ బహదూర్ అస్సాంకు వెళ్ళారు. అస్సాంలో ఉన్న సమయంలోనే ఆయనకు గురుగోవిందుని జన్మవిషయం తెలిసింది.

తండ్రి బలిదానం తరువాత గురుగోవిందుడు గురు పీఠాన్ని స్వీకరించాడు. అప్పటికి ఆయన వయస్సు 9 సంవత్సరాలు మాత్రమే. ఆ తరువాత 8 సంవత్సరాల కాలం ఆయన ఆనందపూర్‌లోనే ఉండి శాస్త్ర, శస్త్ర విద్యలను అభ్యసించాడు. అతని శిష్యులకు కూడా శిక్షణకు వ్యవస్థను ఏర్పాటుచేసాడు. చాలా దూర ప్రదేశాలనుండి వచ్చిన కవులకు ఆశ్రయం కల్పించాడు. దూర దూరప్రదేశాలలో విస్తరించి ఉన్న సిక్కులకు హుకుంనామాజారీ చేసి అస్త్ర, శస్త్రాలను, ధనాన్ని సేకరించాడు. ఒక చిన్న సేనను తయారుచేసి, వారిని యుద్ధనీతిలో ఆంతేరిన వారిగా తయారు చేసాడు.

## జీవితంలో మొదటియుద్ధం

1689వ సంవత్సరం ఏప్రియల్ నెలలో గురుగోవిందుడు జీవితంలో మొదటి యుద్ధాంలో పాల్గొన్నారు గురుగోవిందుని పెరుగుతున్న శక్తిని చూసి తోటి రాజులలో భయం పెరగసాగింది. జాతీయతా భావాన్ని మేలుకొలిపే గురుగోవిందుని ప్రయత్నాలను వమ్ము చేయడానికి వారు అందరూ ఒకటైనారు.

కలిహార్ రాజు భీమ్‌చంద్ కుమారుడు అజ్మీర్ చంద్ వివాహసందర్భంగా గద్వాల్ లో రాజులందరూ తమతమ సేనలతో సహా సమావేశమయ్యారు. వివాహం తరువాత గోవింద సింహునిపైన యుద్ధానికి సిద్ధమయ్యారు. పైవార్త తెలిసి పావుటా గ్రామంలో ఉన్న గోవింద సింహ యుద్ధ వ్యూహంలో భాగంగా భంగాని గ్రామంలో సైన్యాన్ని మొహరించి, యుద్ధంలో స్వయంగా పాల్గొన్నాడు.

పంజాబ్ లోని సింహీరా ప్రాంతఫకీరు సయ్యద్ బహుదూర్ షాతో గురుతేగ్ బహదూర్‌కు మంచి సంబంధాలుండేవి. అతడి సలహామేరకు గురుగోవిం

దసింగ్ 5వందలమంది పఠానులను తనసైన్యంలో చేర్చుకున్నాడు. కానీ కాలేఖాన్ అనే సర్దారు మినహా ఆసైన్యంలో మిగిలిన సైనికులందరూ శత్రువుల పక్షంలో చేరిపోయారు. సయ్యద్ బహాదూర్‌షాకు ఈ విషయం తెలిసింది. వెంటనే అతడు తన 7 వందల మంది శిష్యులు, 4గురు కుమారులతో కలిసి గురుగోవిందునికి సహాయం చేసేందుకు బయలుదేరాడు.

సయ్యద్ బహదూర్‌షా ఇద్దరుకొడుకులు, చాలామంది శిష్యులు యుద్ధములో మరణించారు. ఆ యుద్ధములో గురు గోవింద్‌సింగ్ గెలిచాడు. పర్వతరాజులు తమసైన్యముతోసహా పారిపోయారు. గురుగోవింద్ సింగ్ విజయముతో ఆనందపూర్‌కి తిరిగివచ్చాడు. తగినసమయంలో సహకరించినందుకు సయ్యద్‌ను ఘనంగా సత్కరించాడు. ఆ తరువాత ఆయన లోహగడ్, ఆనందగఢ్, కేశగడ్, ఫతేగడ్ మొదలైన కోటలను నిర్మించాడు.

ఓడిపోయిన రాజులందరు గురుగోవింద్‌సింగ్‌తో సంధిచేసుకున్నారు. ఆ రాజులందరు ఔరంగజే

బుకు పన్ను చెల్లించడం కూడా మానుకున్నారు. దానితో మొగలు సేనలు వారి రాజ్యాలపై దండెత్తి వచ్చాయి. కానీ గురుగోవింద్ సింగ్ సహాయముతో వారు మొగలు సేనలను తరిమివేసారు. అయితే కొద్దిరోజుల తదుపరి మళ్ళీ ఆ రాజులు తమ బలహీనత కారణముగా మొగలు చక్రవర్తితో సంధికి సిద్ధపడ్డారు. ఔరంగజేబు ఆదేశముతో సుబేదారు దిలావర్ ఖాన్ సైన్యము అతని పుత్రుడు రుస్తుమ్‌ఖాన్ నేతృత్వంలో గురు గోవింద్ సింగ్ పై ఆక్రమణకు బయలుదేరింది. ఇరుపక్షాలు యుద్ధానికి సిద్ధపడ్డాయి. కాని యుద్ధము ప్రారంభమయ్యేసరికి అక్కడి నదిలో పెద్ద ఎత్తున వరదరావడంతో మొగలుసేనలు వెనుదిరగవలసివచ్చింది. దీని తరువాత హుస్సేన్ ఖాన్ అనే సేనాపతి రాజులనుండి ధనాన్ని దోచుకోవడం ప్రారంభించాడు. గురు గోవింద్ సింగ్ సైన్యము హుస్సేన్ ఖాన్‌ను కూడా ఓడించి, వెనుకకు తరిమికొట్టింది. ఆసమయములో దక్షిణాన ఉన్న ఔరంగజేబు ఈవార్తవిని తన కొడుకు ముఅజ్జమ్‌ను సైన్యంతో పంపాడు. మొగలు సైన్యం మిగిలిన రాజులను ఓడించినప్ప

టికీ, ఆనందపూర్ మాత్రము సురక్షితముగానే నిలిచింది. ఈ విషయాలన్నీ గురుగోవింద్‌సింగ్ తన 'విచిత్రనాటకము' అనే పుస్తకములో వ్రాసాడు. మొగలుసేన తిరిగి వెళ్ళినప్పటికీ ఎప్పటికైనా తిరిగి వారితో సంఘర్షణ తప్పదని గురుగోవింద్ సింగ్‌కు తెలుసు. అందుకే ఆయన సంసిద్ధముగా ఉండుటకు తగిన బలాన్ని తయారుచేసుకోవడము మొదలుపెట్టాడు. సమాజములోని సంపన్న వర్గం సమాజములో మార్పురావడానికి ఒప్పుకోరని, అలా మార్పు రావడంవల్ల తమకున్న ప్రత్యేక స్థానం పోతుందేమోనని భయపడతారని ఆయనకు తెలుసు. అందుకే సమాజములోని సామాన్యప్రజలను సమీకరించడానికి పూనుకున్నాడు.

## వైశాఖీపండుగ దినం

గురుగోవింద్‌సింగ్ వైశాఖీపండుగ రోజున తన వేలమంది శిష్యులముందర సమావేశమైఉన్నాడు. ఆ సమయంలో అందరిని ఆశ్చర్యపరుస్తూ ఆయన తన ఒరనుండి కత్తిని సర్రునబైటకులాగి,

ఇలా ప్రశ్నించారు "మీలో ఎవరైన ధర్మం కోసం తన ప్రాణమర్పించేవారున్నారా?". ఈ ప్రశ్నవిన్న వెంటనే సభలో కలకలం బయలుదేరింది. ఈ కోలాహలం పెరిగి పెద్దదవడం చూసిన గురుగోవింద్‌సింగ్ తిరిగి రెండుమూడు సార్లు అదే ప్రశ్న వేసాడు. ఇంతలో లాహోర్‌కు చెందిన క్షత్రియయువకుడు దయారామ్ లేచి 'నేను ఉన్నాను' అంటూ ముందుకు వచ్చాడు. గురుగోవింద్ సింగ్ అతనిని లోపలకు తీసుకు వెళ్ళాడు. అప్పటికే అక్కడ కట్టి ఉంచిన మేక తల నరికి, అతనిని అక్కడే ఉంచి రక్తసిక్తమైన ఆఖడ్గంతోటి బయటికి వచ్చాడు. తిరిగి అదే ప్రశ్నవేసాడు. ఈసారి ఢిల్లీ నుంచి వచ్చిన జాట్ యువకుడు ధర్మదాస్ ముందుకు వచ్చాడు. అతనిని కూడా లోపలకు తీసుకువెళ్ళాడు. తిరిగి వచ్చి అదే ప్రశ్న వేసాడు. మూడవసారి ద్వారకకు చెందిన చాకలిమోహన్ చంద్ ముందుకు రాగా అతనిని కూడా పై ఇద్దరిలాగే గదిలోకి తీసుకువెళ్ళడం జరిగింది. ఈ విధముగా మరి రెండుసార్లు ప్రశ్నించగా జగన్నాథపురికి చెందిన వంటవాడు హిమ్మత్, బీదరుకు చెందిన

మంగలి సాహబ్ చంద్ ముందుకు వచ్చారు.

## పంచప్యారాలు

గురుగోవిందసింహుడు ఈ అయిదుగురికీ అందమైన బట్టలు తొడిగి, వారిని "పంచప్యారాలు" గా సంబోధించాడు. వారయిదుగురిని తీసికొని అతడు సభలోనికి రాగానే సభలోనివారు ఆశ్చర్య పోతూ సిగ్గుతో తలవంచుకున్నారు. ఈ 'పంచ ప్యారా' లలో ఒక్కడే క్షత్రియుడు. మిగిలిన నలుగురు తక్కువ వర్గాలుగా పిలువబడే వాటికి చెందినవారే. గురుగోవింద సింహ ముందుగావారికి దీక్షనిచ్చాడు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ తానూ స్వయంగా అదే దీక్ష స్వీకరించాడు. ఖాల్సాను గురుస్థానంలో ఉంచి గురువైన తను మాత్రం సామాన్య ఖాల్సాగా వారిని సేవించాడు. తరువాత ఆయన వారితో కలిసి కూర్చుని భోజనం చేశాడు. తనకున్న సర్వాధికారాలను వారికిచ్చివేశాడు. వారి చేత ఏ ప్రతిజ్ఞ చేయించాడో, తాను కూడా స్వయంగా అదే ప్రతిజ్ఞ తీసుకున్నాడు. ఈవి

ధంగా గురుగోవిందసింహ తన ముందు తొమ్మిది తరాల నుండి వస్తున్న శిక్కు సముదాయాన్ని ఖాల్సా పద్ధతిలోకి నడిపించాడు. ఆయన ఈ విధంగా అన్నాడు. "ఈశ్వరునిపట్ల నిశ్చలమైన ఆరాధనలోనే తీర్థయాత్రలు, దానము, దయ, తపస్సు, సంయమనము ఉన్నాయని ఎవరు భావిస్తారో, ఎవరి హృదయంలో పూర్ణజ్యోతి యొక్క ప్రకాశం ఉన్నదో ఆ పవిత్రమూర్తియే "ఖాల్సా" గొప్ప, పేద, కులవర్గ భావాలు నాశనం చేసి, అందరూ సమానమే అని ఆయన ప్రకటించాడు. తన వారందరికీ తమ పేరు చివర సింహ శబ్దమును పెట్టుకోమని ఆదేశించాడు. ఈ సమయంలోనే ఆయన తనపేరు గురుగోవిందరాయ్‌ని కూడా గురుగోవిందసింహగా మార్చుకున్నాడు.

## వాహిగురూజీకా ఖాలసా

గురుగోవింద్ సింహుడు బాహ్యంగా చేసే పనులు, గుర్తుల యొక్క అద్భుత శక్తిని గ్రహించ గలిగాడు. అతనిచే ప్రారంభించబడిన దీక్షాసంస్కా

రము 'పహుల్' యొక్క వాస్తవిక అర్థము ఇదే. 'పహుల్' సంస్కారములో అందరూ కలిసి ఒక ప్రత్యేక ప్రక్రియ ద్వారా స్వీకరించిన నీటిని అమృతముగా భావిస్తారు. ఆయన ఒక క్రొత్త నినాదమిచ్చాడు. 922.94 PAT

'వాహి గురుజీకాఖాలసా - వాహి గురుజీ కేఫతే' Acc No. 26385

"ఖాలసా ఈశ్వరునివాడు ఈశ్వరుని విజయము నిశ్చయము" 5200

ఆయన ఈ దీక్ష తీసుకున్న ప్రతిసిక్కుకు ఐదు బాహ్యచిహ్నాలను నిర్దేశించాడు. పంచ కకారాలుగా పిలువబడే అవి జుట్టుముడిపెట్టుకోవడం - కేశ్, తలలో దువ్వెన ఉంచుకోవడం - కంగా చేతికి, కడియం ధరించడం - కూడా, నడుముకు పట్టాధరించడం కచ్చ ఎల్ల-పుడు కత్తిని వెంట ఉంచుకోవడం - కృపాణ్. ఈ ఐదునియమాలను ప్రతీ దీక్షాపరుడు తప్పనిసరిగా పాటించాలని ఆయన నిర్ణయించాడు. 'సమర్పణ' పరిశుద్ధత, 'దైవభక్తి', 'శీలము' మరియు 'శౌర్యము' ల

భావాలు ఈ చిహ్నముల వెనుకున్నాయని ఆయన భావించాడు.

'ఖాలసా' పంథ్ నిర్మాణంలో తీవ్రమైన వ్యతిరేకతలు ప్రారంభమయ్యాయి. 'పహుల్' దీక్ష తీసుకున్న సిక్కులు తమ ఇండ్లకు వెళ్ళిన తరువాత దీనిని ప్రచారం చేయడం ప్రారంభించారు. ఐతే కహిలూరు రాజు ఇది చాలా పెద్దదిగా, ప్రమాదమైనదిగాను తలచి భయపడిపోయాడు. గురుగోవింద్ సింగ్ ఒక మత సంప్రదాయాన్ని కాస్తా సంపూర్ణముగా రాజకీయ వ్యవహారాలలో కలపడం కహలూరు రాజుకు ఇష్టములేదు. ఆయన ఒక ఉత్తరములో గురుగోవింద్‌సింగ్‌ని ఆనందపూర్ విడిచి మరెక్కడికైనా వెళ్ళిపొమ్మని కోరాడు. కాని గురు గోవింద్‌సింగ్ అందుకు ఒప్పుకోలేదు.

ఇదే అదునుగా తీసుకున్న పర్వతరాజులు ఇరవై వేల సైన్యముతో గురుగోవింద్ సింగ్ మీదకు యుద్ధానికి వచ్చారు. గురుగోవింద్‌సింగ్ దగ్గర కేవలం ఎనిమిది వేల సైన్యము మాత్రమే ఉంది. అయినప్పటికీ ఖాలసా సైన్యం విజయము

సాధించింది. రోపార్ వరకు శత్రువులను తరిమి కొట్టారు. ఈ యుద్ధము 1700 వ సం.ములో జరిగింది. ఓడిపోయిన రాజులు నిరాశ చెంది, ఔరంగజేబుకు ఒక ప్రతినిధిని పంపారు.

అతనితో పంపిన లేఖలో గురుగోవింద్ సింగ్ శక్తి వల్ల వారికి పెరుగుతున్న ఇబ్బందులు మరియు ఆయన రాజ చిహ్నాలను ధరించిన విషయాన్ని తెలియచేసారు. గురుగోవింద్ సింగ్ తానే నిజమైన చక్రవర్తినని భావిస్తున్నాడని కూడా వ్రాసి పంపారు. అంతేకాక దీనితో ఔరంగజేబు పరిపాలన ప్రమాదములో పడింది అనే భయాన్ని కూడా కలిగించే విదంగా వ్రాసారు.

ఔరంగజేబు వెంటనే తగినచర్యలు తీసుకున్నాడు. సర్ హింద్ మరియు లాహోరు సుబేదారులను గురుగోవింద్ సింగ్ మీద యుద్దానికి పంపారు. కానీ ఈ యుద్ధములోకూడా మొగలు సేన ఓడిపోయింది. కహిలూరు రాజు మరొకసారి ప్రయత్నించినప్పటికీ చివరికి నిరాశేమిగిలింది.

పర్వతరాజులకు బాధ పెరిగిపోసాగింది. సమ



'వాహె గురుకా ఖాల్సా, వాహె గురు కీ ఫతే'

యంచూసి గురుగోవింద్‌సింగ్‌ను దెబ్బతీసే ప్రయత్నములో వారు ఉన్నారు. అదే సమయములో మొగలు సర్దారులు సయ్యద్‌బేగ్, ఆలీఖాన్ అనేవారు లాహోరునుండి ఢిల్లీవస్తున్నారు. పర్వతరాజులు వాళ్ళిద్దరికీ రోజుకి రెండు వేలరూపాయలు ధనాన్ని ఇచ్చే ఒప్పందంపైన, వారిని గురుగోవింద్ సింగ్ పైన యుద్ధానికి ఆహ్వానించారు. వారి దగ్గర పదివేలమంది ఆయుధధారులైన సైనికులున్నారు. గురుగోవింద్‌సింగ్ చమకౌర్ దగ్గర తన సైన్యంతో సిద్ధంగా ఉన్నాడు. అక్కడే వారిమధ్య యుద్ధము జరిగింది. గురుగోవింద్ సింగ్ పరాక్రమానికి, వ్యక్తిత్వానికి ప్రభావితుడయిన సయ్యద్‌బేగ్ గురుగోవింద్ సింగ్ పక్షములో చేరిపోయాడు. తన స్నేహితుడి ఈచర్య ఆలీఖాన్ మనోనిబ్బరంపై దెబ్బతీసింది. అతడు యుద్ధభూమివదిలి పారిపోయాడు.

## ఆనందపూర్ ముట్టడి

పర్వతరాజులు, తన బలమైన సర్దారులు

ఓడిపోవడం చూసి ఔరంగజేబు చాలా చింతా క్రాంతుడయ్యాడు. ఒక పెద్దసైన్యాన్ని పంపాడు. ఆ సైన్యములో సర్‌హింద్, లాహోరు, జమ్ము సుబేదారుల సైన్యముకూడా కలసివుంది. ఇరువది రెండుమంది పర్వతరాజులు తమతమ సైన్యములతో కూడా వచ్చివారితో కలిశారు. గోవింద్‌సింగ్ తన శక్తికి తగ్గట్టు తయారయ్యాడు. మొదట పర్వతరాజులు, మొగలులసైన్యము ఖాలసాసైన్యము చేతిలో నిలువలేక పోయింది. కాని కొద్దిరోజులలోనే ఆవిశాల మొగలుసైన్యము ఆనందపూర్‌ను చుట్టుముట్ట గలిగారు. ఆనందపూర్‌తో బయటివారికి సంబంధము తెగిపోయింది. పైగా ఆ ఊరిలో ధాన్యమునకు, నీటికి కరువొచ్చింది. ఆకలి, దాహంతో సైనికులు అలమటించారు. కోటవిడిచి బయటకు వస్తే, సురక్షితంగా విడిచిపెడతామని మొగలుసేనాని ఖురాను మీద, పర్వతరాజులు గీతమీద ప్రమాణం చేసి సందేశాలు పంపసాగారు. కొందరుసైనికులు అందుకు అంగీకరించమని గురువును ఒత్తిడి చేయసాగారు. అప్పుడు గురువు 'వెళ్ళదలచిన వారు వెళ్ళవచ్చుని

అయితే అందుకు ముందు గురు శిష్య సంబం ధాన్ని తాము తెంచుకుంటున్నట్లు రాసివ్వమని' అన్నాడు. 40 మందిసిక్కులు ఆ విధంగా వ్రాసిఇచ్చి కోటవదిలి వెళ్ళిపోయారు. కోటముట్టడి మరింత బలంగా తయారైంది. ఎనిమిది మాసములు గడి చిన తరువాత గురుగోవింద్ సింగ్ కూడా ఆకోటను వదిలి వెళ్ళిపోవుటకు నిశ్చయించాడు. తన తల్లి, భార్యలు, నలుగురు పుత్రులు అజీత్ సింగ్, జుజారాసింగ్, జోర్ఖావర్ సింగ్, ఫతేసింగ్ ఇంకా తన మిగిలిపోయిన స్నేహితులతో కలిసి కోట వదిలి వెళ్ళిపోయాడు.

## కాళరాత్రి

అది 21 డిసెంబరు 1704 కాళరాత్రి. శత్రువులకు గురుగోవింద్ సింగ్ కోట నుండి బైట కువచ్చాడని తెలిసింది. వారు తమ ప్రమాణం మరిచిపోయి గురుగోవింద్ సింగ్ ను పట్టుకోవడానికి సరసానది ఒడ్డున వర్షం పడుతున్నప్పటికీ యుద్ధా నికి తలబడ్డారు. గురుగోవింద్ సింగ్ తన

కొడుకులు అజీత్‌సింగ్, జుజార్‌సింగ్, మరో 40 మంది శిష్యులను తీసుకొని చమకౌర్ చేరుకున్నాడు. మిగిలిన అతని కుటుంబసభ్యులు అతని నుండి విడిపోయారు. చిన్నకొడుకులు రావజొ సింగ్, ఫతేసింగ్ గురుగోవిందుని తల్లితో కలిసి వారికి ఇదివరలో వంటవాడుగా ఉన్న గంగారామ్ గ్రామానికి చేరుకున్నారు. కాని అతను విశ్వాస ఘాతకుడై వీరిని మోసగించాడు. ఆ పిల్లలిద్దరిని సర్‌హింద్ సుబేదారు వజీర్‌ఖాన్‌కు అప్పగించాడు. వజీర్‌ఖాన్ వారిని 27 డిసెంబర్ 1704 నాడు సజీవ సమాధి చేయించాడు. గురుగోవిందుని తల్లి ఈ వార్తవిని బాధతో ప్రాణాలు విడిచింది.

ఈ పిల్లలను సజీవసమాధి చేసేముందు నవాబు వీరిని ఇస్లాం మతం తీసుకోమని, వారు కోరిందేదైనా ఇస్తానని ఆశ చూపాడు. అయితేవారు ఒప్పుకోలేదు. "మా ధర్మం మాకు ప్రాణాలకంటే కూడా ప్రియమైనది. మేముమాచివరి శ్వాస వదిలే దాకా దానిని వదలము. మేము గురుగోవింద్ సింగ్ పుత్రులం. మాతాత గురుతేగ్ బహదూర్ ధర్మ రక్షణకై ఆహూతయ్యారు" అని

ప్రృఢంగా సమాధానం ఇచ్చారు. దానితో నవాబు కోపోద్రిక్తుడై వారిని సజీవ సమాధి చేసాడు. సమాధి చేసే సమయములో అన్నయ్య కళ్ళలో నీరు కారడం చూసిన తమ్ముడు "అన్నయ్యా! నీ కళ్ళలోంచి నీరేమిటి? నువ్వు బలిదానము చేయడానికి భయపడుతున్నావా?" అని అడిగాడు. దానికి అన్న సమాధానము చెప్తూ, "నువ్వు చాలా అమాయకుడివి. నేను మృత్యువును చూసి భయ పడను. మృత్యువే నన్నుచూసి భయపడుతుంది. అందుకే అది ముందు నీవైపు సాగుతోంది. చిన్నవాడవైన నీవు ముందు బలిదానము చేయువల సివస్తున్నందుకే" నేను దుఃఖిస్తున్నాను అంటాడు. ప్రపంచచరిత్రలో ఇంత దారుణ హత్యలు ఇంకెక్కడా ఉదహరించలేదు. ఇంత చిన్న పిల్లలు ధర్మము గురించి బలిదానము చేసిన సంఘటన కూడా చరిత్రలో ఎక్కడా కనబడదు.

గురుగోవింద్ సింగ్ ఇద్దరు భార్యలు సుందరీ, సాహిబాదేవి సోదరుడు మణిసింగ్‌తో కలసి ఢిల్లీ వెళ్ళిపోయారు. చమకౌర్ కోటలో జరిగిన యుద్ధంలో గురుగోవిందుని ఇద్దరు పెద్ద కుమా

రులు కూడా చనిపోయారు. కోటనాశ్రయించి ఉన్న 40 మందితో ఇక అక్కడ సురక్షిత ముగా ఉండలేమని గ్రహించి గురుగోవిందసింగ్ మిగిలిన ముగ్గురు స్నేహితులను తీసుకొని కోటను విడిచాడు. వేరువేరు దిక్కులలో వారు బయ లుదేరారు. మాచివాడ అడవులలో ముళ్ళమధ్య, చెప్పులులేని పాదాలతో, ఆకులు, అలములుతింటూ గురువు తిరుగాడసాగాడు. బట్టలు చినిగి పోయాయి. కాళ్ళకు చెప్పులు లేక నడవడం మూలంగా కాళ్ళు బొబ్బ లెక్కి, నడవలేక ఒకచోట విశ్రమించాడు. ఇక్కడే ఆయన నజీఖాన్, గనీఖాన్ అనే ఇద్దరు పఠాన్‌ల కంటబడ్డాడు. వాళ్ళకు ఆయనపట్ల ఎంతో భక్తి ఉండేది. గురుగోవిందసింహుడు ఆనంద్‌పూర్‌లో ఉన్నపుడు మధ్యఆసియానుండి తీసుకొనివచ్చిన గుఱ్ఱాలను వీరు ఆయనకు అమ్ముతూండేవారు. తమ వెనక మొగలుసైన్యము ఉన్నప్పటికీ వారు ఆపదలో పడతామని తెలిసికూడా వారు గురుగో విందసింహుని రక్షించారు. ఆయనకు ముస్లిం ఫకీరు లాగా నల్లటి బట్టలు తొడిగారు. 'ఉచ్ఛ్-కా-పీర్' అని చెబుతూ ఆయనను ఒక పల్లకీలో

కూర్చుండపెట్టుకొని బయలుదేరారు. ఉచ్ అంటే రెండు అర్థాలు ఉన్నాయి. ఒకటి పెద్దఅని కాగా, రెండవది ముల్తాన్‌కి సమీపంలోగల ఒక ముస్లింల పుణ్యక్షేత్రం.

ఒకసారి మొగలు సైన్యంలోని కొందరికి అనుమానం వచ్చింది. ప్రశ్నోత్తరాలు నడిచినా వారికి సంతృప్తి కలుగ లేదు. విచారణకోసం కాజీ పీర్ మహమ్మద్‌ను పిలిపించమన్నారు. అదృష్టవశాత్తు ఆ కాజీ గురుగోవింద సింగ్‌కు చిన్నతనంలో పారశీభాషనేర్పేవాడు. అందుచేత అతడు పరిస్థితిని గ్రహించి, ఏదో సర్దిచెప్పి మొగల్ సైన్యాన్ని పంపివేసాడు. ఇక్కడ ఉండగానే కొన్నిరోజులకు తన కొడుకులు జొరావర్‌సింగ్, ఫతేసింగ్ చనిపోయారన్న హృదయవిదారకవార్త గురువుకు తెలిసింది. మెల్లమెల్లగా పాత స్నేహితులు కలవడం మొదలు పెట్టారు. తిరిగి శక్తిని పెంచుకోవడం జరుగుతోంది. ఇదే సమయంలో సర్‌హింద్ సుబేదార్ వజీర్‌ఖాన్ గురువును వెతకడం మొదలుపెట్టాడు. గురువు సైన్యం ఖిండరాణాలో ఉండగా ఇరుపక్షాలు ఎదురుపడ్డాయి. యుద్ధం జరిగింది.

ఈ యుద్ధంలో వజీర్‌ఖాన్ సైన్యం ఓడిపోయింది. సిక్కు సైన్యము ఆనందంతో పండుగచేసుకొంది. మొగలు సైన్యము మాత్రం విచారంలో మునిగి పోయింది.

## ఆ నలభైమంది

ఈ యుద్ధంలో విశేషం 40 మంది సిక్కులు అత్యంత వీరోచితముగా యుద్ధంచేసి తమ ప్రాణా లర్పించడం. ఈ 40 మంది ఆనందపూర్ కోటనుండి గురుశిష్యసంబంధం తెంచుకుని వెళ్ళి పోయిన వారు. తమ ప్రాణాలను అర్పించి, ముందుచేసిన దానికి వారు ప్రాయశ్చిత్తము చేసుకొన్నారు. అప్పటినుండి శిక్కులు తాము ప్రతిరోజు చేసే ప్రార్థనలో "నలభైమంది ముక్తులు" అనే పేరుతో వాళ్ళను శ్రద్ధగా స్మరిస్తారు. ఈ యుద్ధం జరిగిన కొండరాణా వీరి వీరత్వానికి చిహ్నంగా 'ముక్తసర్'గా మారింది. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో వీరిని స్మరిస్తూ ఇక్కడ ఒక పెద్ద జాతర జరుగుతూంటుంది. గురుగోవింద సింగ్

అక్కడ నుండి తల్వండి సాహెబ్‌లో ఉన్న తన మిత్రుడు డల్లా వద్దకు చేరాడు. వాస్తవానికి ఈ ప్రదేశం చాలా శ్రేష్ఠమైనది. పంజాబ్‌లోని చాలా పురాతన వంశాలకు చెందిన పెద్దలు, రాజవంశాలకు చెందినవారు ఇక్కడ ఉన్నారు. వారందరూ గురువునుండి దీక్ష తీసుకొని ఖాల్సాపంథ్‌లోనికి వచ్చారు.

ఇక్కడకు వచ్చిన తరువాత గురుగోవింద్ సింగ్ గురుగ్రంథ సాహెబ్‌ను తిరిగి రూపొందించాడు. మెల్లి మెల్లిగా ఆస్థలము అధ్యయనానికి కేంద్రం అయిపోయింది. అంతేకాదు అది 'సిక్కులకు కాశీ'గా ప్రసిద్ధి పొందింది. చరిత్రకారుల కధనం ప్రకారం ఇక్కడ ఉండగానే ఔరంగజేబు గురుగోవింద సింహుని ప్రత్యేకంగా కలవడానికి పిలిపించాడు. దానికి జవాబుగా గురుగోవిందసింగ్ ఔరంగజేబు గతంలో చేసిన విశ్వాసఘాతుకవైఖరిని గుర్తుచేస్తూ లేఖవ్రాశాడు. ఔరంగజేబు వెంటనే తన సర్దార్‌లను పిలిచి గురుగోవిందసింగ్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగ కూడదని ఆజ్ఞాపించాడు. గౌరవ పూర్వకంగా ఆయనను తనవద్దకు తీసుకొనిర

మ్మని ఆజ్ఞాపించాడు. ఆ సమయంలో ఔరంగజేబు అహమ్మద్ నగర్ లో ఉన్నాడు. 1706 అక్టోబరులో గురువు రాజస్థాన్ గుండా దక్షిణానికి బయలుదేరాడు. దారిలో చాలామంది రాజపుత్రరాజులు ఆయనకు ఘనమైన స్వాగతం పలికి గౌరవించారు. ఈ ప్రయాణం మధ్యలోనే 1707 ఫిబ్రవరి 20వ తేదీన ఔరంగజేబు మరణించిన వార్త తెలిసింది. ఈ వార్త తెలిసిన గురుగోవిందసింగ్ ఢిల్లీకి బయలుదేరి వెళ్ళాడు. అక్కడే ఉన్న తన ఇద్దరు భార్యలను ఆయన కలిసాడు.

ఔరంగజేబు చనిపోయిన తరువాత అతని కొడుకులు సింహాసనం గురించి దెబ్బలాడు కొంటున్నారు. ఆసమయంలోనే ఒక కొడుకు ముఅజ్జమ్ గురుగోవిందుని ఆశీస్సులకోసం వచ్చాడు. తరువాత అతనే బహదూర్ షా పేరుతో ఢిల్లీ సింహాసనాన్ని అధిరోహించాడు. కొన్ని రోజుల తరువాత బహదూర్ షా గురుగోవిందుని పిలిపించి ఘనంగా సత్కరించాడు కూడా. సన్మానంలో దర్బారు ఆచారంగా తనకు ఇచ్చిన కిరీటాన్ని ధరించడానికి గురువు ఒప్పుకోక, దానిని తన శిష్యుని ద్వారా

తన శిబిరానికి పంపివేసాడు. బహదూర్ షా ఆయ నను ఒక ఋషి పుంగవునిగా చూసేవాడు. ఢిల్లీ చక్రవర్తి తనను ఒక గురువులా భావించినప్పటికీ ఆయన బహదూర్ షాని ఒక మిత్రునిలా భావించారు. బహదూర్ షా తన సోదరుడు ఖంబక్ష్ దుర్మార్గాలను అణచడానికి సైన్యంతో దక్షిణానికి వెడుతూన్నప్పుడే ఆయన కూడ దక్షిణానికి బయలుదేరాడు.

మొగలు సేనలు ముందుకు సాగుతూండగా గురువు గోదావరి ఒడ్డున నాందేడ్ లో ఆగిపోయాడు.

## బందాబైరాగి

ఉజ్జయినిలో దావూద్ మతానికి చెందిన గురునారాయణదాస్‌తో గురుగోవిందసింహుడు కలసినప్పుడు ఆయన నావేల్ లో ఒక బైరాగి ఉన్నాడని, అతను అద్వితీయమైన శక్తికలవాడని, చూడదగిన వాడని చెప్పినట్లు అందరూ చెప్తుకొంటారు.

ఆ బైరాగి మాధవ్ దాస్‌తో గురుగోవిందుడు నాందేడ్ లో కలుసుకోవడం జరిగింది. గురుగోవిం

దసింగ్ అతని ఆశ్రమానికి వెళ్ళిన సమయంలో మాధవ్ దాస్ ఆశ్రమంలో లేడు. గురువు అతడి పీఠంపై కూర్చున్నాడు. మాధవ్ దాస్ వచ్చి గురుగోవింగసింహుని గద్దెదింపడానికి తన మంత్ర విద్యలను ప్రదర్శించాడని, అవేవీ గురువుపై పనిచేయకపోవడంతో మాధవ్ దాస్ ఆయనను మహాత్మునిగా గుర్తించాడని చెబుతారు. గురు గోవిందసింహు అతనికి కర్మసందేశాన్ని ఉపదేశించాడు. దేశంలోని పరిస్థితులను అతనికి వివరించాడు. బైరాగి మాధవ్ దాస్ గురువు ఉపదేశానికి ప్రభావితుడై ఆయనకు తాను స్వయంగా 'బందా' - దాసుడైనట్లు ప్రకటించుకున్నాడు. ఈవిధంగా బైరాగి మాధవ్ దాస్ బందాబైరాగి అయినాడు. తన జీవన సర్వస్వాన్ని గురువుకు అర్పించాడు. గురుగోవింద్ సింగ్ అతడిని తన వారసునిగా పంజాబుకు పంపాడు.

## నాందేడ్‌లో మృత్యువు

నాందేడ్ చేరిన తరువాత ఒకమాసంలోనే

గురుగోవిందసింహుని జీవనలీల సమాప్తమైంది. 1708 అక్టోబరు 7వ తేదిన ఒక పఠాన్ సైనికుడు ఆయనపై కత్తితో దాడి చేసాడు. గురువు ఆ సమయమున విశ్రాంతి తీసుకొంటున్నాడు. దగ్గరలో ఆయనకు రక్షణగా ఎవరూలేరు. గురువు తన పక్కనే ఉన్న కత్తితీసి ఆ పఠాన్‌ను అంతం చేశాడు. గురువు కేకలకు శిష్యులు వచ్చారు. వారు బైటఉన్న ఆపఠాన్ అనుచరులిద్దరిని పట్టి చంపేసారు. వెంటనే గురువు గాయాలకు మందు వేసి ఉపశమనం పొందేలాచేసారు. మూడు, నాలుగు రోజులు గడిచాయి. అయితే తన అంతిమ సమయం సమీపించిందని అంటూ తెలిసిన గురుగోవిందుడు శిష్యులను దగ్గరకు పిలిచి "వాహెగురుజీకీ ఫతే" అంటూ ప్రాణాలువిడిచాడు.

మరణించేనాటికి ఆయన వయస్సు కేవలం 42 సంవత్సరాలు. నాందేడ్‌లో ఆయనకు జ్ఞాపకచిహ్నముగా కట్టిన గురుద్వారా "హుజూర్‌సాహెబ్" పేరుతో ఒక తీర్థక్షేత్రమయింది.

భగవద్గీతలో భగవాన్ శ్రీకృష్ణుడు ఇలా

అన్నాడు.

"ఎప్పుడెప్పుడు ధర్మమునకు కీడు జరుగుతుందో, అప్పుడు నేను అవతారం ఎత్తుతాను". గురుగోవిందసింగ్ కూడ ఇవే మాటలు చెప్పాడు. "నేను ధర్మపరిరక్షణ చేసి, సాధుసంతులను రక్షించడానికి జన్మించడం జరిగింది" సాధుజనులను రక్షించడము, దుష్టుల వినాశనము జరిగితేనే ధర్మం నిలిచి ఉంటుంది.

ఇది తెలిసే గురుగోవిందసింగ్ ఆయుధాలను ధరించి యుద్ధంచేసాడు.

## 'తేగ్' కీ జయహో

గురువు తన జీవితమంతటిని దరిద్రంచేత పీడించబడుతూ, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయిన సమాజంలో ఆత్మవిశ్వాసము, సాహసము నిర్మించడానికి వినియోగించాడు.

డాక్టర్ నారంగ్ చెప్పినట్లుగా కత్తికి, తుపాకీకి దూరంగా ఉండే వారు సైతం వీరులుగా

యుద్ధం చేసారు. చాకలి, మంగలి, చెప్పులు కుట్టుకునే వారుకూడ. అందరూ ఆశ్చర్యపోయేటంతగా వీరులుగా మారారు. గురుగోవిందుసింగ్ తన రచనలలో పరమాత్ముని గురించి అనేక రకాలుగా వర్ణించారు అయితే ఆయనకు "కాలు"ని పేరు చాలా ఇష్టం. "మంచివారికి సుఖాన్ని కల్పించడానికి, దుష్టులను నశింపచేయడానికి, ప్రపంచాన్ని సుస్థిరపరచడానికి నేను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి "తేగ్" - ఖడ్గం ఒక్కటేసాధనం. 'తేగ్'కీ జయ్‌హో - ఖడ్గానికి జయమగు గాక! అని ఆయన వ్రాసుకున్నాడు."

## వీరరసం పొంగించిన కవి

హిందీభాషలోని వీరకవులలో 'చాంద్ బరదాయ్', 'భూషన్'ల పేర్లు ఎక్కువగా వినిపిస్తూంటాయి. భూషన్ కవి వీరరసంలో అగ్రస్థానంలో ఉండగా, గురుగోవిందసింగ్ వీరరసంలో సహజకవి. ధర్మయుద్ధం కోసమే ఆయన కవిత్వం వ్రాశాడు. అలా వ్రాసిన కవి మరి యొకరు కని

పించరు. తన 'చండీచరిత్' అనే కావ్యంలో తాను వీరగతిని పొందాలనే కోరికను గురుగోవిందసింగ్ వ్యక్తీకరించాడు.

డాక్టర్ మహేష్‌సింగ్ గురుగోవింద సింహుని వ్యక్తిత్వం గురించి ఇలా వ్రాసారు. "ఈ విష యాన్ని మనం అర్థంచేసుకోవాలి. గురుగోవిం దసింగ్ ముస్లింలకు వ్యతిరేకంగా యుద్ధాన్నిచేసి, ఆవేశాన్ని చూపించలేదు. కేవలం "తురకల"కు విరుద్ధంగా మాత్రమే ఆయన పోరాడారు. ఆయన "మ్లేచ్ఛ" శబ్దాన్ని ప్రయోగించారు. ఇదే విశేషం భూషణకవిలో కూడా కనిపిస్తుంది. ఆయుగంలో తురకశబ్దం ఛత్రపతి శివాజీ, గురుగోవింద సింహుడు దేనికి విరుద్ధంగా పోరాడారో ఆ రాజకీయ శక్తిని తెలియచేసేది."

## వీరభక్తుడు

గురుగోవింద సింగ్ హిందూశక్తినంతటినీ సమీ కరించాడు అనడానికి శైవ, శాక్తేయ, వైష్ణవ సాహిత్యానువాదం ప్రమాణంగా కనబడుతుంది.



మృత్యువు కబళించడానికి ముందు ధ్యానమగ్నుడై ఉన్న గురువు

గురుగోవిందసింగ్ వ్యక్తిత్వం అద్వితీయమైనది. ఆయన ఒక భక్తుడు. దానితోబాటు అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజాఉద్యమం నడిపిన నాయకుడు కూడా. సూరదాస్, తులసీదాస్, కబీర్, గురునానక్‌లు అందరూ భక్తులే. కాని గురుగోవిందసింగ్ వీరత్వంతో కూడిన భక్తుడు. దానితోబాటు మానవులందరు సమానమని, అందరి హృదయాలలో ఒకే జ్యోతి ప్రజ్వరిల్లుతున్నదని ఆయన ప్రగాఢ విశ్వాసం.

## లక్షమందితో ఒక్కడిపై పోరాడు

గురుగోవింద సింగ్ కాలంలో దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉంది. విదేశీయుల పరిపాలన ప్రారంభమై ఆనాటికి 600 సంవత్సరాలైంది. ప్రజలపై అత్యాచారాల ద్వారా కొంతకాలం, సంఘర్షణలతో కొంతకాలం, అప్పుడో ఇప్పుడో మంచితనంతో కొంతకాలం దేశంలో విదేశీపాలననడిచింది. తమ శక్తినంతటనీ భారతదేశ సంస్కృతి, ధార్మిక విశ్వాసాలను నాశనం చేయడా

నికే ఉపయోగించిన ఔరంగజేబువంటివారి పాలన సాగింది. ఈ పరిస్థితులలో ఈ రాక్షసశక్తిని అరికట్టడానికి దేశ ప్రజలందరిని మేల్కొల్పవలసిన పరిస్థితి ఏర్పడింది. గురుగోవిందసింగ్ విదేశీపరిపాలనలో నలిగిపోతున్న ప్రాంతాలలోని ప్రజలను సంఘటిత పరచాడు. సామాన్యప్రజలలో మార్పు తీసుకొని రావడానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఆత్మవిస్మృతిని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని కల్గించడానికి, "లక్ష మందితో ఒక్కడివై పోరాడు" అని వారిలో ఉత్సాహాన్ని కల్గించాడు.

అందుకే భారతదేశ చరిత్రలో ఆయనకు అత్యంత శ్రేష్ఠస్థానం కల్పించబడింది.

* * *

చదవండి! చదివించండి!!

# ఛత్రపతి శివాజి

క్రూరమైన మొగలాయి పరిపాలనలో హిందూసమాజం క్రుగ్గుతున్నవేళ, గో, బ్రాహ్మణాలయాదులకు రక్షణలేని వేళ, పవిత్రమాతృమూర్తుల కన్నీళ్ళు మహానదులై ప్రవహిస్తున్నవేళ ఛత్రపతి శివాజీ జన్మించాడు. 'శివాజీరాజు అసామాన్యుడు!' అని మొగలులే అబ్బురపడే విధంగా హైందవ సమాజ రక్షణకు ఉద్యమించాడు. స్వతంత్ర హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించి, హిందూ దేశంలో హిందువులు సగర్వంగా జీవించగలిగే స్థితిని నిర్మాణం చేశాడు.

'అగర్ శివాజి న హోతాతో సున్నతి హోతీ సబ్ కీ'

-శివాజి లేకపోతే అందరికీ సున్తీ చేయబడేది- అని సమకాలీన కవులుసైతం అంగీకరించిన ఆ స్థితిని నిర్మాణం చేయడానికి శివాజీ ఎన్ని అడ్డంకులనధిగమించాడో, ఎన్ని రకాల ప్రయత్నాలు సాగించాడో తెలిపేదే ఈ పుస్తకం.

చదవండి! చదివించండి!!

# ఝాన్సీలక్ష్మీబాయి

22 $\frac{1}{2}$ సం.ల పిన్నవయస్సులోనే తన బుద్ధికుశలత, శౌర్యసాహసాలు, కార్యకౌశలం ద్వారా చరిత్రపుటలలో అమరురాలై నిలిచిపోయిన వీరాంగన ఝాన్సీరాణి లక్ష్మీబాయి. నేటికీ వేలాది భారతీయుల హృదయాలలో ప్రేరణాజ్యోతులను ప్రభవింపజేసే దివ్య తారలలో ఒకరామె.

ఆంగ్లేయ సింహాసనాలను అల్లల్లాడించిన పరాక్రమము, దేశభక్తి కలబోసి రూపొందిన ఆమె జీవితమే ఈ చిన్ని పుస్తకం.

చదవండి! చదివించండి!!

# భగత్ సింగ్

భారతీయులను అనేక రకాల అవమానాలకు, హింసాకాండకు బలిచేస్తున్న ఆంగ్లేయుల పరిపాలనపై భగ్గున మండిన వాడు భగత్ సింగ్. హింసను హింసతోనే ఎదుర్కోవాలనే విశ్వాసంతో, మాతృభూమి సేవలో నవ్వుతూ నవ్వుతూ జీవితాన్ని బలిదానంచేయగల దృఢసంకల్పంతో ఆంగ్లేయుల నెదిరించిన విప్లవవీరుడు భగత్ సింగ్.

ఉరికంబాన్నెక్కేందుకు తొందర పడుతూ, 'భగవంతుడా! నాకు మళ్ళీ విప్లవకారునిగానే జన్మనివ్వు' అని ప్రార్థించిన ఒక అగ్నికణం కథే ఈ పుస్తకం.

చదవండి! చదివించండి!!

# వీర సావర్కార్

భారతదేశ స్వాతంత్ర్య సాధనకోసం పోరాడిన విప్లవ వీరుల వరుసలో అగ్రగణ్యుడాయన. తన కార్యాలద్వారానే కాక, తన కావ్యాలద్వారాకూడా ఆంగ్లేయపాలకులను బెంబేలెత్తించిన కవి వీరుడాయన.

స్వాతంత్ర్యవీరసావర్కార్ జీవనం ప్రతి యువకుని హృదయాన్ని ఉర్రూతలూగిస్తుంది. రెండు జీవితఖైదు శిక్షలు, జైళ్ళలో అంతులేని యాతనలు ఆయనలోని భావోద్వేగాన్ని ఏమాత్రం నాశనం చేయులేకపోయాయి. అగ్నిగుండాలవంటి తన రచనాస్త్రాలను ఆంగ్లేయులపైకి సంధించాడాయన.

స్వయంగా జీవితమంతా స్వాతంత్ర్య సాధనకోసం సమిధను గావించడమే కాదు. తనలాంటి వందలాది యువకులను తన జీవితకాలంలోనే నిర్మాణించేసిన ఆదర్శ స్వాతంత్ర్యవీరుడు సావర్కార్.

స్ఫూర్తిదాయకమైన ఆయన జీవితమే ఈ పుస్తకం.